కదా లేక వేరే పేరు ఏదైనా ఉందా? కనుక ఇది బ్రహ్మ ద్వారా బ్రాహ్మణుల రచన యొక్క గోల్డెన్ జూబ్లీ. దీనిలో అందరు బ్రహ్మాకుమారీ, కుమారులే. గోల్డెన్ జూబ్లీలో మీలో గోల్డెన్ యుగం అంటే సత్వప్రధానమైన సంకల్పాలు, సంస్కారాలు ప్రత్యక్షం చేయాలి. ఈవిధమైన గోల్డెన్ జూబ్లీ జరుపుకోవాలి. ఇదైతే నిమిత్తమాత్రంగా విధానంగా జరుపుకుంటున్నారు. కానీ వాస్తవంగా గోల్డెన్ జూబ్లీ అంటే బంగారుయుగం తయారుచేసే గోల్డెన్ జూబ్లీ. కార్యం సఫలం అవ్వటం అంటే కార్యానికి నిమిత్తమైన ఆత్మలు సఫలస్వరూపంగా అయినట్లే. ఇప్పుడు కూడా సమయం ఉంది. ఈ 3 నెలలలో విశ్వమనే వేదికపై అతీతమైన గోల్డెన్ జూబ్లీ జరపండి. ప్రపంచం వారు గౌరవం ఇస్తారు మరియు మీరు ఇక్కడ సమాన స్థితిని ప్రత్యక్షం చేయాలి. గౌరవార్థం ఏది చేసినా అది నిమిత్తమాత్రం కానీ వాస్తవానికి ప్రపంచం ముందు చేసి చూపించాలి. మేమందరం ఒకటే! ఒకనికి సంబంధించిన వారము, ఏకీరసస్థితిలో ఉండేవారము ఇలా ఒకే సంలగ్నతలో నిమగ్నమై ఒకని పేరుని ప్రత్యక్షం చేసేవారము అనే ఈ అతీతమైన మరియు ప్రియమైన గోల్డెన్ స్థితి యొక్క జెండా ఎగరవేయండి. స్వర్ణిమ ప్రపంచం యొక్క దృశ్యాలు మీ నయనాల ద్వారా, మాట ద్వారా మరియు కర్మ ద్వారా స్పష్టంగా కనిపించాలి. ఈవిధమైన గోల్డెన్ జూబ్లీ జరుపుకోవాలి.

ఈవిధంగా సదా అవినాశి శుభాకాంక్షలకు పాత్రులైన శ్రేష్ట పిల్లలకు, స్వయం యొక్క ప్రతి సంకల్పం మరియు కర్మ ద్వారా క్రొత్త ప్రపంచం యొక్క సాక్షాత్కారం చేయించే పిల్లలకు, మీ స్వర్ణిమ స్థితి ద్వారా విశ్వాత్మలలో స్వర్ణిమ ప్రపంచం వచ్చేస్తుంది అనే శుభ ఆశా దీపం వెలిగించే వారికి, సదా వెలుగుతూ ఉండే సితారలకు, సఫలతా దీపాలకు, ధృఢ సంకల్పం ద్వారా క్రొత్త జీవితం యొక్క దర్శనం చేయించేవారికి, దర్శనీయమూర్తి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, అవినాశి శుభాకాంక్షలు, అవినాశి వరదానంతో పాటు నమస్తే.

## భగవంతుని యొక్క భాగ్యవంతులైన పిల్లల యొక్క లక్షణాలు..... 18-11-85

భాగ్యవిధాత బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా పిల్లలందరి మస్తకంలో భాగ్యం యొక్క రేఖలు చూస్తున్నారు. ప్రతి ఒక్కరి పిల్లల మస్తకంలో భాగ్యం యొక్క రేఖలు ఉన్నాయి కానీ కొంతమంది పిల్లల రేఖలు స్పష్టంగా ఉన్నాయి మరియు కొంతమంది పిల్లలు యొక్క రేఖలు స్పష్టంగా లేవు. ఎప్పుడైతే భగవంతుని వారిగా అయ్యారో భగవంతుడు అంటే భాగ్యవిధాత! భగవంతుడు అంటే దాత, విధాత! అందువలన పిల్లలుగా అవ్వటం ద్వారా భాగ్యం యొక్క అధికారం అంటే వారసత్వం పిల్లలందరికి తప్పకుండా లభిస్తుంది. కానీ ఆ లభించిన వారసత్వాన్ని జీవితంలో ధారణ చేయటం, సేవలో ఉపయోగించి శ్రేష్టంగా చేసుకోవటం, స్పష్టంగా చేసుకోవటం దీనిలో నెంబర్‌వారీగా ఉన్నారు. ఎందుకంటే ఈ భాగ్యం ఎంతగా స్వయంపట్ల లేక సేవ పట్ల కార్యంలో ఉపయోగిస్తారో అంత పెరుగుతుంది అంటే రేఖ స్పష్టంగా ఉంటుంది. బాబా ఒక్కరే మరియు అందరికి ఒకే విధంగా ఇస్తున్నారు.


Created by Universal Document Converter

బాబా నెంబర్‌వారీగా భాగ్యం పంచడం లేదు కానీ, భాగ్యం తయారు చేసుకొనేవారు ఇంత ఉన్నతమైన భాగ్యం పొందడంలో శక్తిననుసరించి తీసుకుంటున్నారు కనుక నెంబర్‌వారీగా అవుతున్నారు. అందువలన కొంతమంది రేఖ స్పష్టంగా ఉంది, కొంతమంది రేఖ స్పష్టంగా లేదు. రేఖ స్పష్టంగా ఉన్న పిల్లలు ప్రతి కర్మలో స్వయాన్ని భాగ్యవాన్ ఆత్మగా అనుభవం చేసుకుంటున్నారు. వెనువెంట వారి ముఖం ద్వారా మరియు నడవడిక ద్వారా భాగ్యం ఇతరులకి కూడా అనుభవం అవుతుంది. ఇతరులు కూడా ఈవిధమైన భాగ్యవంతమైన పిల్లలను చూసి ఈ ఆత్మలు చాలా భాగ్యవంతులు, వీరి భాగ్యం చాలా శ్రేష్టమైనది అని ఆలోచిస్తున్నారు మరియు అంటున్నారు. ప్రతి కర్మలో స్వయాన్ని భగవంతుని యొక్క భాగ్యవంతమైన పిల్లలుగా అనుభవం చేసుకుంటున్నారా?అని స్వయాన్ని అడగండి. భాగ్యమనేది మీ వారసత్వం. వారసత్వం ఎవ్వరికి లభించకుండా ఉండదు. భాగ్యాన్ని వారసత్వ రూపంలో అనుభవం చేసుకుంటున్నారా లేదా శ్రమ చేయాల్సివస్తుందా? వారసత్వం సహజంగా లభిస్తుంది. శ్రమ పడాల్సిన అవసరం ఉండదు. లౌకికంలో కూడా తండ్రి యొక్క ఖజానాపై, వారసత్వంపై పిల్లలకు స్వతహాగానే అధికారం ఉంటుంది. మరియు తండ్రి యొక్క వారసత్వం లబించింది అనే సంతోషం కూడా ఉంటుంది. ఈవిధంగా భాగ్యం యొక్క సంతోషం ఉంటుందా లేక ఎక్కుతూ, దిగుతూ ఉంటున్నారా? అవినాశి వారసత్వం లభిస్తుందంటే ఎంత సంతోషంగా ఉండాలి? ఒక జన్మ ఏమిటి, అనేక జన్మలు భాగ్యం మీ యొక్క జన్మసిద్ధ అధికారం. ఇలా నిశ్చయంతో వర్ణన చేస్తున్నారా? సదా భాగ్యం యొక్క మెరుపు ప్రత్యక్షరూపంలో ఇతరులకి కనిపించాలి. భాగ్యవంతులైన పిల్లల గుర్తు - భాగ్యవాన్ ఆత్మ సదా ఒడిలో పాలింపబడుతుంది. ఊయలలో ఊగుతుంది, మట్టిలో పాదం పెట్టదు, ఎప్పుడు పాదం మురికి అవ్వదు. ప్రపంచంలో భాగ్యవంతులైన పిల్లలు తీవాచీలపై నడుస్తారు మరియు మీరు బుద్ధిరూపీ పాదం ద్వారా సదా చింతకి బదులు ఫరిస్తాల ప్రపంచంలో ఉంటారు. ఈ పాత మట్టి ప్రపంచంలో బుద్ధిరూపీ పాదం పెట్టరు అంటే బుద్ధిని మురికిగా చేసుకోరు. భాగ్యవంతులు మట్టిబొమ్మలతో ఆడుకోరు. సదా రత్నాలతో ఆడుకుంటారు. భాగ్యవంతులు సదా సంపన్నంగా ఉంటారు. అందువలన ఇచ్ఛా మాత్రం అవిద్యాస్థితిలో ఉంటారు. భాగ్యవాన్ ఆత్మ సదా మహాదాని పుణ్యాత్మగా అయ్యి ఇతరుల భాగ్యం కూడా తయారుచేస్తుంది. భాగ్యవాన్ ఆత్మ సదా కిరీటం, తిలకం మరియు సింహాసనాధికారిగా ఉంటుంది. భాగ్యవాన్ ఆత్మ ఎంత భాగ్య అధికారియో అంత త్యాగి ఆత్మగా ఉంటుంది. భాగ్యానికి గుర్తు-త్యాగం. త్యాగం భాగ్యాన్ని స్పష్టం చేస్తుంది. భాగ్యవాన్ ఆత్మ సదా భగవంతుని సమానంగా నిరాకారి, నిరహంకారి మరియు నిర్వికారి ఈ మూడు విశేషతలతో నిండుగా ఉంటుంది. ఈ అన్ని గుర్తులు మీలో అనుభవం చేసుకుంటున్నారా? భాగ్యవాన్ ఆత్మల లిస్ట్‌లో అయితే ఉన్నారు కదా! కానీ శక్తిననుసరించి ఉన్నారా లేక సర్వశక్తివంతులుగా ఉన్నారా? మాస్టర్ కదా! బాబా మహిమలో ఎప్పుడు శక్తిననుసరించి లేక నెంబర్‌వారీ అని ఉండదు బాబాని సర్వశక్తివంతుడు అని అంటారు. మరి మాస్టర్ సర్వశక్తివంతులైన మీరు శక్తిననుసరించి ఎందుకు ఉంటున్నారు? సదా శక్తివంతులుగా ఉండాలి. శక్తిననుసరించి అనే మాటకు బదులు సదా శక్తివంతులుగా అవ్వండి మరియు తయారుచేయండి.

ఏ జోన్ వారు వచ్చారు? అందరు వరదాన భూమికి చేరుకుని వరదానాలతో జోలెను నింపుకుంటున్నారు కదా! వరదాన భూమి యొక్క ఒక్కొక్క చరిత్రలో మరియు కర్మలో విశేష


Created by Universal Document Converter

వరదానం నిండి ఉంది. యజ్ఞభూమికి వచ్చి కూరగాయలు తరిగినా, బియ్యం శుభ్రం చేసినా దీనిలో కూడా యజ్ఞ సేవ యొక్క వరదానం నిండి ఉంటుంది. యాత్రలకు వెళ్ళినప్పుడు అక్కడ దేవాలయం శుభ్రం కూడా చాలా పుణ్యంగా భావిస్తారు. ఈ మహాతీర్థం లేదా వరదాన భూమి యొక్క ప్రతి కర్మలో ప్రతి అడుగులో వరదానమే వరదానం నిండి ఉంది. మరి ఎంతగా జోలె నిండింది? పూర్తిగా జోలె నింపుకొని వెళ్తారా లేక శక్తిననుసరించి నింపుకుంటారా? ఎవరు, ఎక్కడి నుండి వచ్చినా కలయిక జరుపుకోవడానికి వచ్చారు. మధువనంలో ఒక సంకల్పం లేక ఒక సెకను కూడా వ్యర్థంగా పోకూడదు. సమర్థంగా అయ్యే ఈ అభ్యాసం మీ స్థానంలో కూడా సహయోగం ఇస్తుంది. చదువు మరియు పరివారం. చదువు యొక్క లాభం కూడా తీసుకోవాలి మరియు పరివారం యొక్క విశేష అనుభవం కూడా చేసుకోవాలి.

బాప్‌దాదా అన్ని జోన్‌ల వారికి సదా వరదాని, మహాదాని అయ్యే శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రపంచం వారికి పండుగ అయిపోయింది. కానీ మీకు ఉత్సాహంతో నిండిన ఉత్సవం సదా ఉంటుంది. సదా మీకు పండుగే అందువలనే ప్రతి రోజు శుభాకాంక్షలే – శుభాకాంక్షలు! మహారాష్ట్ర వారు సదా మహాన్‌గా అయ్యి మహాన్‌గా చేసే వరదానాలతో జోలెను నింపుకునేవారు. కర్ణాటక వారు సదా తమ హర్షితముఖం ద్వారా స్వయం సదా హర్షితంగా ఉంటూ మరియు ఇతరులని సదా హర్షితంగా చేస్తూ జోలె నింపుకుంటూ ఉండాలి. ఉత్తరప్రదేశ్ వారు ఏమి చేస్తారు? సదా శీతల నదుల సమానంగా శీతలత యొక్క వరదానం ఇచ్చి శీతలదేవిగా అయ్యి శీతలదేవీలను తయారుచేయండి. శీతలత ద్వారా సదా సర్వాత్మలను అన్ని రకాల దు:ఖాలను దూరం చేయండి. ఈ విధంగా వరదానాలతో జోలెను నింపుకోండి.

సదా శ్రేష్ఠభాగ్యం యొక్క స్పష్ట రేఖధారులకు, సదా బాబా సమానంగా సర్వశక్తులతో సంపన్నంగా, సంపూర్ణ స్థితులై ఉండేవారికి, సదా ఈశ్వరీయ మెరుపు మరియు భాగ్యం యొక్క నిశ్చయంలో ఉండేవారికి, ప్రతీ కర్మ ద్వారా భాగ్యవంతులుగా అయ్యి భాగ్యం యొక్క వారసత్వం ఇప్పించే మాస్టర్ భగవంతులకు, శ్రేష్ఠ భాగ్యవంతులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణుల యొక్క సంగమయుగీ అతీతమైన, ప్రియమైన శ్రేష్ఠ ప్రపంచం.....20-11-85

సదా అతీతమైన మరియు ప్రియమైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బ్రాహ్మణుల రచయిత బాబా తన యొక్క చిన్న అలౌకిక సుందరమైన ప్రపంచాన్ని చూస్తున్నారు. ఈ బ్రాహ్మణుల ప్రపంచం సత్యయుగీ ప్రపంచం కంటే చాలా అతీతమైనది మరియు అతి ప్రియమైనది. ఈ అలౌకిక ప్రపంచం యొక్క బ్రాహ్మణాత్మలు ఎంత శ్రేష్ఠమైవారు మరియు విశేషమైనవారు? దేవతారూపం కంటే కూడా ఈ బ్రాహ్మణ స్వరూపం విశేషమైనది. ఈ ప్రపంచం యొక్క మహిమ–అతీత స్థితి. ఈ ప్రపంచం యొక్క ప్రతి ఆత్మ విశేషమైనది. ప్రతి ఆత్మ స్వరాజ్యాధికారి రాజులు. ప్రతి ఆత్మ స్మృతి తిలకధారులు, అవినాశి తిలకధారులు, స్వరాజ్య


Created by Universal Document Converter